## నిరుపేద బాలే రమ్య ఎంబిబిఎస్ చదువు కోసం ఆర్థిక సహాయం అందజేసిన మహా ఆది సేవ సమితి సభ్యులు డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్



వర్ధన్నపేట నవంబర్ 13 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో మహా ఆది సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్, విక్రమ్ కుమార్ సౌజన్యంతో రాయపర్తి మండలం బురన్ పల్లి గ్రామానికి చెందిన బలే రమ్య %ణ/శీ% ఎల్లయ్య టి ఆర్ ఆర్ మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ఫ్రీ సీట్ రావడంతో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న రమ్యకు మహా ఆది సేవ సమితి అండగా నిలిచింది. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలనే పట్టుదాల కలిగిన ప్రతి దళిత కుటుంబానికి మహా ఆది సేవాసమితి అండగా ఉంటుందని విద్య పరమైన ఎలాంటి సహాయమైన చేస్తామని ప్రతి ఒక్కరు సమయాన్ని వృధా చెయ్యకుండా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యకి పేదరికం అడ్డు కాదని తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాల్య దశ నుండే సరైన శిక్షణ అవసరమని నేటి సమాజంలో మొబైల్ ఫోన్లకు, టివి లకు దూరంగా ఉంచాలని కోరారు. ఇప్పటి వరకు మహా ఆది సేవ సమితి ఆధ్వర్యంలో ఉన్నత చదువులు చదివే 197 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సీనపల్లి విక్రమ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు జోగుల కుమారస్వామి, పసులాది నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రైమరీ పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్‌లు, షూస్, టై, బెల్ట్ ల అందజేత

### -ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 13 (వుదయం ప్రతినిధి):మండలం కొండాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, షూస్, టై, బెల్ట్ లు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ కొధాటి దయాకర్ రావు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, తెరల యాకయ్య, గజవెల్లి ప్రసాద్, చిన్నల రాజబాబు, బసబోయిన సుధాకర్, ఎద్దు రమేష్, యూసఫ్, ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియమాపకాలను నిలిపివేయాలి

### -వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య



వర్ధన్నపేట నవంబర్ 13 (వుదయం ప్రతినిధి):తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రానికి పక్క రాష్ట్రంగా ఉన్న కర్ణాటక రాష్ట్రం కూడా ఇటీవల ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలయేంతవరకు ఉద్యోగ నియమాపకాలం నిలిపివేస్తామని తీర్మానం చేసినారు. కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నియమాపకాలను నిలిపివేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నియమాకాలు ఆపలేని పక్షంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో సమావేశమై ముఖ్యమంత్రి చర్యలను ఖండిస్తామని కూడా మేం స్పష్టం చేస్తున్నాం మాదిగలకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున ప్రజాసామిక ఉద్యమాలను నడిపిస్తామని తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద వర్ధన్నపేట పట్టణ నాయకులు చింత మురళి వర్ధన్నపేట మండల కన్వీనర్ మంద అమరేందర్ పాల్గొన్నారు.

## అధికారులపై దాడి అమానుషం...

### -టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్

మెట్ పల్లి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడి అమానుషమని తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు మంగళవారం మెట్ పల్లి లో సంఘ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు అధికారులపై దాడికి ఉసిగొల్పిన దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపి కి తమ అసోసియేషన్ తరపున ఫిర్యాదు చేశామన్నారు భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈసమావేశంలో మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు గంగాధర్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ జిల్లా సహాయ అధ్యక్షులు పుప్పాల హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు

## సంస్థ గత ఎన్నికల కార్యశాల...

### -బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి
### -బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంస్థగా ఎన్నికల కార్యశాల కోరుట్ల పట్టణ కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై దిశా నిర్దేశం చేశారు ఇందులో భాగంగా ప్రతి కార్యకర్త అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వాలు నమోదు చేయించాలని 100 సభ్యత్వాలు చేసిన కార్యకర్త ఆక్టివ్ మెంబర్షిప్ తీసుకోవాలని కోరారు రానున్న ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడానికి పోటీ చేసే ప్రతి సర్పంచులకు వార్డు కౌన్సిలర్ కు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు రాగుల సత్యం కన్వీనర్ సుఖేందర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వద్దేపల్లి శ్రీనివాస్ రుద్ర శ్రీనివాస్ ఏలేటి నరేందర్ రెడ్డి గుంటుక సదాశివ ఖండం అంజయ్య భోగ శ్రావణి రాష్ట్ర పదాధికారులు జిల్లా పదాధికారులు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు అన్ని మండలాల మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు వివిధ మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎర్నేని దంపతులు



కోదాడ టౌన్ నవంబర్ 12(వుదయం): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం కలుగుతుందని కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గల శివాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా ఎర్నేని బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉ ంటుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎం. డి. జానీ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి రూ. 10 వేలు సాయం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 12 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎండి జానీ మృతి చెందగా ఆ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి పరామర్శించారు. మంచాల వీరేశం, పుల్లంగారి సిద్దయ్య, తయాబలి, ముజ్జు, అంకతి రమేష్, నమిల రమేష్ గౌడ్, జహంగీర్, సలావుద్దీన్, దస్తగిర్, రహీం, సుంకరి చంద్రం కుటుంబ సభ్యులున్నారు.

## శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం లో భక్తిశ్రద్ధలతో వ్రతాలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 12 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం సింగారం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం ఆవరణలో కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చెన్నూరి చంద్రశేఖర్, సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు మామిడాల రోహితాచార్యులు వ్రత పూజలు నిర్వహించగా, సుమారు 50 జంటలు పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలను అర్చక స్వాములు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థి ఎంపిక.

### -సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్.




ఖానాపురం నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారులోని తెలంగాణ ట్రైబల్. వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ లోని ఇంటర్మీడియట్ చదువుకుంటున్న బి నవీన్ అండర్ 17 విభాగంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికవడం గర్వకారణంగా ఉందని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 6, 7, 8 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం సైనిక్ స్కూల్ కె గర్వకారణంగా ఉందని తెలుపుతూ, ఈనెల 16 నుంచి మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన విద్యార్థిని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ శ్రీనివాసస్వామి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన ఉన్నత అధికారులు.



(వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ టౌన్లో మంగళవారం బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి టీచర్ కాలనీ లో కుటుంబ సర్వే ను పరిశీలించండ0 జరిగింది. ఈ కార్యక్రమం లో డిఎల్పిఓ నాగరాజు స్థానిక తహసీల్దార్ ముజిబ్,ఎంపీడీఓ రాణి పంచాయతీ సెక్రటరి పాల్గొన్నారు..

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలసి ఈవీఎం గోదాంను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.. ఈవీఎం గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాం వద్ద భద్రతా విధానం గురించి పలు సూచనలు చేశారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది పటిష్ట నిఘాను ఉంచాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. భద్రత రిజిస్టర్ లో సంతకం చేశారు గోదాం నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు అందించారు.



కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, ఎలక్షన్ డిటి రఘు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంకటయ్య, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీటి సందీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

యాదాద్రి భువనగిరి /నవంబర్ 12వుదయం పతినిది :-మోత్కూర్ మండలం పొడిచెడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు డీటి సందీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు పరిశీలన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల ఇన్చార్జి ఏనుగు జితేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది,వారు మాట్లాడు భారతీయ జనతా పార్టీ ప్రజలలో ఎంతో విశ్వాసాన్ని నింపిందని,కార్యకర్తలు అందరూ కష్టపడి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మరింత ముందుకెళ్లి క్రియాశీలకంగా పని చేయాలని ప్రతి బూత్ లో 100 సభ్యతలకు తగ్గకుండా నమోదు కార్యక్రమం చేపట్టి రానున్న సంస్థ గత ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు



గుంటి సతీష్ కిసాన్ మోర్చా బిజెపి నాయకులు అందం సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ ,ఓబీసీ మోర్చా నల్ల పోగుల వెంకన్న, కడమంచి సైదులు, బండ నరసింహ పాల్గొనడం జరిగింది

## పదోతరగతి పరీక్ష రుసుమును నిర్ణీత గడువులోగా చెల్లింపులు జరపాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు

నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి): పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించిన వివరాల ప్రకారం పరీక్షల రుసుము చెల్లింపుల విషయంలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారని, రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకోవచ్చని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.



జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో చదువుతున్న 10వ విద్యార్థులకు ఆయా తేదీలను తెలియపరచి, అపరాధ రుసుము లేకుండా ఈనెల 18వ తేదీలోగా పరీక్షల రుసుము చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలని, వెంటనే పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు పరిచి, జిల్లా పరీక్షల విభాగానికి అందజేయాలని డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

## జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్పండుగ వేడుకలు....

### -ఛత్ మాతా ఉపవాసం ఆచరించి, అస్తమించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించిన లక్షలాది మంది భక్తులు

హైదరాబాద్ నవంబర్ 12 ( )బీజన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఛత్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంవత్సరం హైదరాబాద్‌లో, జన్ సేవా సంఘ్ స్ఫూర్తికి మూలమైన మాజీ డిజి శ్రీ వికె సింగ్ ఐపిఎస్ మార్గదర్శకత్వంలో, మహాపర్వ ఛత్ పూజ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ట్విన్ సిటీ హైదరాబాద్‌లో 29 ఘాట్‌లలో ఇందులో లక్షలాది మంది ఛత్ భక్తులు ఛత్ మాతా ఉపవాసం ఆచరించి, అస్తమించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించారు మరియు మరుసటి రోజు ఉదయించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం ద్వారా ముగించారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పోలీసు శాఖతో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసిలు కూడా ప్రభుత్వం, యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మరియు అధికారులు మరియు ఉద్యోగులు చాలా



అభినందనీయమైన సహకారాన్ని అందించారు. ఈ వారందరికీ జన్ సేవా సంఘ్ జనరల్ సెక్రటరీ రాజీవ్ చౌబే కృతజ్ఞతలు తెలుపుతూ, ఆఫీస్ బేరర్లు, అధికారులు, అన్ని ఛత్ పూజ ఘాట్ ఇన్‌ఛార్జ్‌లు మరియు జన్ సేవా సంఘ్ సభ్యులందరి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు సిబ్బంది నిరసన

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ సిబ్బంది మంగళవారం నిరసనలు తెలిపారు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియూ రెవెన్యూ సిబ్బంది పై జరిగిన దాడిని నిరసిస్తూ మహదేవ్‌పూర్ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది నల్లా బ్యాడ్జిలు ధరించి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసనలు తెలిపారు భవిషత్తులో ఇలాంటి సంగటన పునరావృత్తం కాకుండ దాడికి పాలపడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయల సిబ్బంది తోపాటు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి..

**ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జీవోలను అమలుపరచండి..**

**సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు ,నవంబర్12(వుదయం ప్రతినిధి): శరవేగంగా అభివృద్ధి చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని.. గత ప్రభుత్వ హాయంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివరించడంతోపాటు చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందించారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతుండడంతో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేయాల్సి వస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరైన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్లు, ఆర్డిఓ కార్యాలయం పనుల కోసం నిత్యం పటాన్చెరు ప్రజలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు ప్రకృతి పై అవగాహన



జన్నారం,నవంబర్ 12(వుదయం విలేకరి) గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రకృతి పై అవగాహన చేపట్టామని ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. ప్రకృతి పై అవగాహన పెంచేందుకు''వనదర్శిని'' కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జింకల పునరావాస కేంద్రం, ఈడీసీ, బటర్ఫ్లై గార్డెన్‌లో సీతాకోకచిలుకలు,పక్షులు వన్యప్రాణుల ఆవాసాలు వంటి అంశాలపై జీవవైవిధ్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అటవీ అధికారులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు



ముధోల్:12నవంబర్ (వుదయం ప్రతినిధి ) వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఫార్మా విలేజీకి ఎంపిక చేసిన గ్రామాలలో సోమవారం ప్రజాభిప్రాయానికి వెళ్లిన కలెక్టర్, తహసీల్దార్, రెవెన్యూ ఉద్యోగుల పైన దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ముధోల్ తహసిల్దార్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ముధోల్ తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వాహణ లో భాగంగా గ్రామసభకు వెళ్లిన కలెక్టర్,సిబ్బంది పై దాడి చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. నిందితుల ను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విఠల్,జూనియర్ అసిస్టెంట్లు నరేష్, నవీన్,విఆర్ఏ సాయినాథ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి



ముధోల్:12నవంబర్(వుదయం ప్రతినిధి ) కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా కాలనీలో ఇంటింటా తిరుగుతూ కుల గణన సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి వచ్చే అధికారులకు పూర్తి సమాచారాన్ని తెలియజేయాలని అన్నారు.సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వేను పూర్తి చేయాలని అన్నారు.

## ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో గెలుపొందిన వారికి బోడేపూడి ట్రస్టు ద్వారా 10,000 రూపాయలను అందజేసిన బోడేపూడి రాజా .

ఖమ్మం నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): నేలకొండపల్లి మండలం , రాజేశ్వరపురం గ్రామము లో పాలేరు శాసన సభ్యులు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం , సమాచార శాఖల మంత్రివర్యులు గౌ?శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో... “ రైతు సంబరాలు ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన లో నాలుగో స్థానంలో గెలుపొందిన వారికి 10,000 రూపాయలను ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా బోడేపూడి ట్రస్టు ద్వారా అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , జిల్లా నాయకులు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నేతలు..



రాయపర్తి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం ను హైదరాబాద్ నివాసంలో టిపిసిసి సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దబ్బెట రమేష్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కందికట్ల రాజయ్య, పసునూరి స్వామి, వరంగల్ జిల్లా ఎస్సీ వైస్ చైర్మన్ మాజీ ఎర్ర రామచందర్ మర్యాదపూర్వకంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం కలిసి బొకే శాలువతో సత్కరించారు.

# విద్యార్థిని మృతి పట్ల సంతాపం



బాసర నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) ఆర్జీయూకేటీ యూనివర్సిటీ లో పియుసి రెండవ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ మృతిపై వర్సిటీ పరిపాలన భవనం వద్ద మంగళవారం విద్యార్థులు ఆయా విభాగాల అధ్యాపకులు సంతాప వ్యక్తం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని మృతి చెందడం బాధాకరమన్నారు. దురదృష్టకరమైన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, విద్యార్థి కుటుంబానికి వర్సిటీ తరఫున ప్రగాఢ సంతాపం తెలిపారు.కార్యక్రమంలో అడ్మిన్స్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ , అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు న్యాయం చేస్తాం విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి,



నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి , సభ్యులు చారకొండ వెంకటేష్ కి హైకోర్టు ఆర్డర్ కాపిని మంగళవారం అందజేశారు.గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు మాట్లాడుతూ గౌరవ ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు .గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది

కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాము , చక్కటి రిజల్ట్స్ ని తెప్పించాము ,విద్యార్థులు తల్లిదండ్రుల మరియు అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నాము. జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాము. అలాంటి గెస్టు లెక్చరర్స్ ని కంటిన్యూయేషన్ ఇచ్చి సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానంద గౌడ్ , మన్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల్లో బోధన సామర్థ్యాలను పరిశీలిన



ముధోల్, నవంబర్12 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ వేణుమాధవ్ సందర్శించి ఆచార్యుల బోధన తీరును, విద్యార్థులలో విద్యా సామర్థ్యాలను,పాఠశాల రికార్డులను పరిశీలించి మార్గదర్శనం చేశారు. వీరితో పాటు పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు అకాడమిక్ ఇంచార్జీ దేవేందర్ చారి పాల్గొన్నారు.

# సర్వేను పక్కాగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



గద్వాల నవంబర్ 12(వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మండలాల వారిగా ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లలో సర్వే పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తహసీల్దార్ లు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.ఎనిమరేటర్లు,సూపర్వైజర్లు పూర్తి బాధ్యతతో తప్పులు దొరలకుండా ప్రతిరోజు లక్ష్యం మేరకు సర్వే నిర్వహించాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను సాయంత్రం ఐదు గంటల తర్వాత అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామాలలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా సర్వే నిర్వహించేందుకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ప్రజా ప్రతినిధుల ఇళ్లకు తప్పనిసరిగా వెళ్లి సర్వే నిర్వహించాలని అన్నారు. సర్వే నిర్వహణ అనంతరం సేకరించిన డేటాను అప్డేట్ చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్లను సమకూర్చుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్ లు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో రెవెన్యూ, టీఎన్జీవోస్, టీజీఓవోస్ ఉద్యోగుల నిరసన




నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి)వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో రెవెన్యూ, టీఎన్జీవోస్ ఉద్యోగులు, అధికారులు మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల సభ్యులు మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికిపాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, అందరూ ఆర్డీవోలు, తహసిల్దార్లు టీజీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి ఖాజా మైనుద్దీన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న కిష్టన్న, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ బావాండ్ల వెంకటేష్, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# చురుకుగా సాగుతున్న ఇంటింటి సర్వే

**-ఒక్కో ఇంటికి రెండు మూడు సార్లు తిరగాల్సి వస్తుంది.**

**మేము వెళ్లేసరికి పనులకు వెళ్తున్నారు.**

**-ఎల్. ఎఫ్. ఎల్, హెచ్ ఎం సూపర్వైజర్ బి. నాగరాణి, ఏనుమరేటర్ జగదీష్**



(గద్వాల నవంబర్ 12 వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి కుల గణన వివరాలు నమోదు సేకరించాలని ప్రకటించడంతో మూడు, నాలుగు రోజులపాటు గ్రామాలలో ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించినట్లు బిజ్వారం ప్రాథమిక పాఠశాల స్కూలు హెచ్ఎం బి. నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఇంటింటికి కులగనన నమోదు చేస్తూ ఒక్కో ఇంటికి రెండుసార్లు మూడుసార్లు తిరగాల్సి వస్తుందని ఆమె అన్నారు. గ్రామాల్లో రైతులు పొలం పనికి వెళ్లే వాళ్ళు ఎక్కువగా ఉంటున్నారని, ఇంటిదగ్గర చిన్నపిల్లలు ఉండడంతో వాళ్లకి ఏమీ తెలవకపోవడంతో మరల సాయంత్రం పూట వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. సాయంత్రం వరకు ఎక్కువ ఇండ్లకు తిరగటం వివరాల సేకరణ జరిగిందని ఆమె తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సర్వేకు వెళ్లేసరికి ఎవరు ఉండటం లేదని అన్నారు. సాయంత్రం పూట పొలం పనులకు వెళ్లి వచ్చిన వారిని కలవడంతో రాత్రి పొద్దుపోతుందని తెలిపారు. ఏది ఏమైనా ప్రతి ఇంటికి కులగణన నమోదు చేస్తున్నామని అన్నారు.

# తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాగ్దేవి, కొట్టం, శ్రీవిద్య జూనియర్ కళాశాలలలో జరిగిన బీఆర్ఎస్వి విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో కాలేజీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్ఎస్వి కమిటీల ద్వారా విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత మోసాలని ప్రశ్నిస్తాం అని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ ల పైన పోరాడుతామనీ అన్నారు. మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎప్పుడు నిర్మిస్తారని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిండా ముంచిందని తెలిపారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినారు. గురుకులాల్లో మౌలిక వసతులను గాలికి వదిలేసినారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పీజీ పాస్ అయితే 50,000,మరియు పీహెచ్డీ పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తామన్నారు వాటి సంగతి ఏమైందని అన్నారు. ప్రతి మండలంలో ఇంటర్నెట్ స్కూల్ నిర్మిస్తామన్నారు దాని



సంగతేమైందని డిమాండ్ చేశారు. జాబ్ కాలండర్ అన్నారు అది జోకు క్యాలెండర్ గా ఉంది దాంట్లో పస లేదు,సాంఘిక సంక్షేమ హాస్టల్లో మరియు 1023 గురుకుల లో మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని కోరారు. గ్రూప్–1లో జీవో 29 రద్దు చేయాలి. తక్షణమే జిల్లా కేంద్రంలో బి.ఎడ్ కళాశాలను, టిటిసి కళాశాలను, నవోదయ స్కూల్స్ ను కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మోడల్ స్కూల్స్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉచిత బస్సు బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏమైంది,పై హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు మాజ్, మాధవ్, గణేష్, ప్రశాంత్, బషీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి నీ సన్మానించిన కర్రి వేణుమాధవ్

విజయవాడ నవంబర్ 12 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నూతనంగా ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిని ఆంధ్రప్రదేశ్ గౌడ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురుమూర్తిని బీసీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి తన విలువైన సేవలు అందిస్తున్న గురుమూర్తి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వడం అభినందనలు తెలెపారు. ఈ కార్యక్రమంలో



బీసీ నాయకులు తోలేటి సురేష్ పిళ్ళా దినేష్ కృష్ణ బిజెపి విశ్వకర్మ కౌసల్య విభాగం ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కే రాఘవేంద్ర పాల్గొన్నారు

# సమగ్ర సర్వేకు సహకరించి అభివృద్ధికి పాటుపడండి



అలంపూర్ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం చేస్తున్నదని దీని ద్వారా రాష్ట్రఅభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తమ ఆట, పాట ద్వారా డప్పు కొడుతు ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పెద్ద ఆముదాలపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సమగ్ర కుటుంబ సర్వే, డ్రగ్స్, పాన్ గుట్కా నిషేధం, అక్షరాస్యత, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆచారి హాజరత్, రాహుల్, భూపతి, స్వామి, రమాదేవి, కేశవులు, కృష్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి కి అధికారులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి)వికారాబాద్ జిల్లా, లగచర్లలో ఔషధ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఇతర అధికారులపై దాడి చేయడం పనికిమాలిన చర్య అని కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మోహినుద్దీన్ అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడికి నిరసనగామంగళవారం ఐడిఓసి కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లు కానీ అధికారులు కాని ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల విధి విధానాలు, మార్గదర్శకాల మేరకు పని చేసే ఉద్యోగులు మాత్రమేమని, జనం లేరని ఎక్కడో ఉన్నారని చెప్తే వెళ్లిన కలెక్టర్ మరియు



సిబ్బంది పై దాడి చేయడం చాలా చాలా దారుణమన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం భూ సేకరణ చట్టం ద్వారా ప్రజల నుండి భూములను సేకరణ చేస్తుందని తెలిపారు. ఔషధ పరిశ్రమ ఏర్పాటుకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులకు రక్షణ కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగుల సంగం అధ్యక్షుడు రామ్ మోహన్, షఫీ, రజాక్, తహసీల్దార్. మురళి, ఈడిఎం శ్రీకాంత్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ కోర్టులో న్యాయసేవల దినోత్సవం

## న్యాయాధికారి మిథున్ తేజ

అలంపూర్ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి)అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం న్యాయసేవల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని కోర్ట్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయాధికారి మిథున్ తేజ హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా జడ్జి మిథున్ తేజ మాట్లాడుతూ కోర్ట్ ల యొక్క సేవలు ప్రతిఒక్కరు వినియోగించు కోవచ్చనని తెలిపారు . ప్రస్తుత సమాజంలో కోర్టులతో ప్రతి ఒక్కరికి పని పడుతుందని, న్యాయ సేవలు పొందడంలో



అందరు సమానమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తిమ్మారెడ్డి, నారాయణ రెడ్డి, నాగరాజు యాదవ్, ఆంజనేయులు, గజేందర్, యుద్ర్ బాషా, అఫ్రోజ్, , కోర్ట్ కు వచ్చిన కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మా" సరికొత్త సీరియల్ ఇల్లు ఇల్లాలు పిల్లలు

## ఈ నెల 12 నుంచి రాత్రి 7 . 30 ని. లకు ఈ సీరియల్ ప్రారంభం




హైద్రాబాద్ నవంబర్12( ) తెలుగువారు ఎంతో అభిమానించి, ఆశీర్వదిస్తున్న నెంబర్ వన్ ఛానల్ "స్టార్ మా"– సీరియల్ కథల ఎంపికలో ఎప్పుడూ ఒక విలక్షణమైన పంథా అనుసరిస్తూ వస్తోంది. ఇదే "స్టార్ మా" విజయ సూత్రం కూడా. అదే వరసలో ఈసారి విభిన్నమైన అనుబంధాల వెలుగునీడలతో వినూత్నమైన కథని అందిస్తోంది. ఆ సీరియల్ పేరు "ఇల్లు ఇల్లాలు పిల్లలు". ఒకరినొకరు అర్థం చేసుకునే భార్యాభర్తలు, బంగారం లాంటి పిల్లలు ఉంటే ఆ ఇంట్లో ఆనందాలకు కొదవే ఉండదు. ఇలాంటి ఆప్యాయతలు అల్లుకున్న ఓ అందమైన కుటుంబం కథ ఇది. ఈ సంతోషాల వెనుక వెల కట్టలేని ప్రేమ వుంది. అంతే కాదు – మనసుని మెలిపెట్టే ద్వేషం కూడా వుంది. ఇద్దర్ని కలిపిన ప్రేమ.. రెండు కుటుంబాల్ని దూరం చేస్తే... ఎన్ని సంతోషాలున్నా ఏదో బాధ అందరినీ వెంటాడుతుంది. అసలు ఆ కుటుంబంలో ఏం జరిగింది? ఆ ప్రేమ, ద్వేషం తాలూకు కథ ఏమిటి? ఎదురు ఎదురుగా ఉన్న రెండు కుటుంబాలు బద్ధ శత్రువులుగా మారిపోయిన కథ ఏమిటో "స్టార్ మా" సరికొత్త సీరియల్ "ఇల్లు ఇల్లాలు పిల్లలు" చెప్పబోతోంది. ఈ నెల 12 నుంచి రాత్రి 7 . 30 ని. లకు ఈ సీరియల్ ప్రారంభం కానుంది. సోమవారం నుండి శనివారం వరకు నాన్ స్టాప్ గా ఈ కథ , మనకెంతో పరిచయమైన ట్టుగా అనిపించే పాత్రలు మీ ముందుకు రానున్నాయి.

# ఆర్థిక సాయం అందజేత





పాపన్నపేట ,నవంబర్12(వుదయం ప్రతినిధి): పాపన్నపేట మండలం చిత్రియలా గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బైరి మాణయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.కాగా మంగళవారం మెదక్ జిల్లా రేషన్ డీలర్ల యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్,పాపన్నపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చేతుల మీదుగా బైరి లలిత కు రూ.50.000 చెక్కును అందజేశారు.ఈసందర్భంగా మెదక్ జిల్లా,పాపన్నపేట మండల అధ్యక్షులు మాట్లాడారు.ఇక నుండి ప్రతి రేషన్ డీలర్ల కుటుంబాన్ని ఆదుకుంటామని,ఏ సమస్య వచ్చిన మేము ఖచ్చితంగా పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఇందులో భాగంగా పాపన్నపేట మండల డీలర్ల ఉపాధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య,రాజ్ కుమార్,దశరథ్,ఏసు,శంకరయ్య,సిద్దయ్య తో పాటు పలు గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాకు..ఎనబై ఫీట్లుగా ఆల్విన్ బైపాస్‌రోడ్డు విస్తరణ

**రూ.12 కోట్లు మంజూరు చేయించిన జగ్గారెడ్డి**
**బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఆరుచోట్ల జంక్షన్లు**
**2.5కి.మీలు పాదయాత్ర చేసి పరిశీలించిన జగ్గారెడ్డి**
**ప్రజలు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు జగ్గారెడ్డి ఆదేశం**

సంగారెడ్డి, నవంబరు12 :ఎనబై ఫీట్లుగా సంగారెడ్డి పట్టణంలోని అల్విన్ బైపాస్‌రోడ్డును విస్తరించడానికి రూ.12 కోట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విడుదల చేయించారు. ఐబీ గెస్ట్‌హౌజ్ నుండి నేషనల్ హైవే సమీపంలోని గుర్రపు బొమ్మ వరకు 2.5 కిలోమీటర్లు ఈ రహదారిని విస్తరించే క్రమంలో మంగళవారం జగ్గారెడ్డి సమీక్షించారు. మున్సిపల్, ఆర్అండ్‌బి, ఎలక్ట్రిసిటీ, హెచ్ఎండీఏ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డులో పర్యటించారు. రోడ్డు మధ్యలో సింగిల్ స్టోన్‌తో డివైడర్ ఏర్పాటు చేయాలని, ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి విస్తరణలో భాగంగా డబ్బాలను తాత్కాలికంగా తొలగించి, పనులు పూర్తికాగానే అదే చోట



మళ్లీ డబ్బాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. 2.5కి.మీలు జగ్గారెడ్డి పాదయాత్ర చేస్తూ వ్యాపారులు, ప్రజల సలహాలు స్వీకరించారు. రహదారి విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పారు. కాగా ఐబీగెస్ట్ నుండి గుర్రపు బొమ్మ వరకు ఆరుచోట్ల జంక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఈ జంక్షన్లు ఉండాలన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రస్కరణ గోడపత్రికల విడుదల

## బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, డాక్టర్. ప్రేమ్ కుమార్

అలంపూర్ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామంలో నవభారత నిర్మాత భారత రాజ్యాంగ రూప శిల్పి, డాక్టర్. భీమ్రావు అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రస్కరణ గోడపత్రికల ను జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, డాక్టర్. ప్రేమ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాత భారత రాజ్యాంగ రూప శిల్పి, డాక్టర్. భీమ్రావు అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ను ఏర్పాటు చేసుకోవడం చాలా శుభ పరిణామం అని అన్నారు. మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయనున్న, డాక్టర్. కదిరే కృష్ణ. బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, గార్ల చేతిల మీదుగా నవంబర్ 15 తేదీన ఉదయం 11 గంటలకు వివిధ గ్రామాల ప్రజలు,



మేధావులు, కవులు, కళాకారులు అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కోరారు.నేటికీ గ్రామాల్లో అంటరానితనాన్ని చూస్తున్నాం అన్నారు. ఇలాంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయడం వల్ల వారు త్యాగాల గురించి తెలుసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు అంబేద్కర్ గురించి తెలుసుకొని ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు నాగరాజ్, గుర్రం గడ్డ కురుమన్న, కొండపల్లి మాజీ సర్పంచ్ సత్యన్న, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ విద్య పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి

యాదాద్రి భువనగిరి / ఆత్మకూరు : నవంబర్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పౌండర్ కె.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ విద్య పై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ... మన మందరం కూడా వాతావరణ కాలుష్యానికి కారణము అవుతునము కావున రేపటి భవిష్యత్ తరాలకు జీవితం ఉండాలి అంటే మనము పర్యావరణని



కాపాడుకునేందుకు చేతన్య వంతులై ప్రతి ఒక్కరు పర్యావరణని కాపాడాలని ప్లాస్టిక్ మరియు పర్యావరణ కాలుష్యానికి కారణము అవుతున్న వస్తువులను వడోదని వాటిని పూర్తిగా నిషేధించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండర్ రవీందర్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఆత్మకూరు పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలి - కలెక్టర్ హనుమంతరావు

– కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజున చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేసుకున్న దరఖాస్తుల మేరకు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ధరణి, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ వంటి దృవపత్రాలను ప్రజలకు సత్వరమే అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ఉండరాదని, సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చౌటుప్పల్ లో ఉన్న సెరికల్చర్ రూర్బన్ సిల్క్ రీలింగ్ యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల లక్కారం 8 వ వార్డును సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఏ ఒక్క ఫార్మ్ పట్ల నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఫార్మ్ ను అత్యంత జాగ్రత్తగా నమోదు చేసి, సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని అన్నారు. అనంతరం చౌటుప్పల్ మండలంలో జై కేసారం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ ను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ధాన్యం కొనుగోలు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. మాయిచ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 19వ మండల పూజ మహోత్సవం

–చేర్మన్ అధ్యక్షుల చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి / భువనగిరి : నవంబర్ వుదయం ప్రతినిధి : పట్టణంలోని శబరి నగర్ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవ కార్యక్రమాల బ్రోచర్ ను మంగళవారం రోజు అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్ల చేతుల మీదుగా బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భువనగిరి పట్టణంలో గత 19 సంవత్సరాలుగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం నవంబర్ 16 2024 నుండి 14 జనవరి 2025 వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అలాగే దేవాలయంలో జరిగే నిత్య పూజలు గణపతి హెూమం, నవాభిషేకములు, అష్టాదశ కలశాభిషేకం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, నిత్య పూజ, గోపూజ, పడిపూజ సాయంత్రం అష్టాదశ కలశపూజ, పల్లకి సేవ అనంతరం హరివరాసనం వంటి కార్యక్రమాలు ఆలయ అర్చకులు బి. కృష్ణ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అలాగే కేరళ రాష్ట్ర శబరిమల ఆలయ పూజారి రాజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో 40 రోజులపాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. నవంబర్ 16 2024 శనివారం రోజు గణపతి హెూమం, ఓంకార ధ్వజారోహణం, మండలకాల హెూమగుండ ఆవిర్భావం, ధ్వజ పూజ, గోపూజ మరియు సుదర్శన హెూమం నిర్వహించబడును. నవంబర్ 17 2024 ఆదివారం రోజు మహా ధ్వజ రోహణం ( కోడి మేట్యం ) ఉదయ స్త్రమాన పూజలు మహా లింగార్చన దివ్య పడిపూజ ప్రారంభం. డిసెంబర్ 7 2024 శనివారం రోజు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకములు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, అర్చన మరియు కళ్యాణం జరుపబడును. డిసెంబర్ 20 2024 శుక్రవారం రోజు పల్లి వేట ఉత్సవం, 21వ తేదీ శనివారం రోజు తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ చంద్రమౌళి గురు స్వామి తనయుడు సి. వెంకటేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో పంబ ఆరట్టు మహోత్సవంలో శబరిమల ఆలయంలో పంబ ఆరట్టు నిర్వహించే సమయంలో గరుడ పక్షులు ఏ విధంగానైతే సంచరిస్తాయో అదేవిధంగా భువనగిరి పట్టణంలో నిర్వహించే పంబా ఆరట్టు కార్యక్రమంలో గరుడ పక్షులు రావడం గొప్ప విశేషం అన్నారు. డిసెంబర్ 27 శుక్రవారం రోజున మండల ముగింపు ఉత్సవంలో భాగంగా మహిషి సంహారం, మండల పూజ పూర్ణాహుతి, పుష్పాభిషేకం, దివ్య వడిపూజ, ధ్వజా అవరోహణం, (కోడి అరక్కం) పవళింపు సేవ, హరివరాసనం మరియు ఉదయాస్త్రమాన పూజ సంపూర్ణంతో మండల పూజ ముగింపు చేయబడును. జనవరి ఒకటి 2025 బుధవారం రోజు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండ నెయ్యాభిషేకం, పడిపూజ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. జనవరి 10 2025 శుక్రవారం రోజు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తికి అభిషేకములు, వస్త్రాలంకరణ , పుష్పాలంకరణ మరియు కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. నేటి కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఈ సంవత్సరం 1246 జంటలతో స్వామివారికి 108 కలశాలతో స్వయంగా భక్తుల సహస్రాలతో అభిషేకం నిర్వహించబడునని చైర్మన్ అయితే రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యామ్ లాల్ ఘటాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, పిఆర్ఓ పాలకుర్తి వేణుమాధవ్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్ పరిశీలన...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్







కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని కొత్తపేట గ్రామంలో ఉన్న శాతవాహన జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం వెల్గటూర్ మండలంలోని కొత్తపేట శాతవాహన జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్లును పరిశీలించారు అనంతరం ఫ్యాక్టరీ మిల్లులో పత్తి ఉత్పత్తి అవుతున్న ప్రక్రియ అడిగి తెలుసుకున్నారు ఎన్ని దశలు పత్తి ఉత్పత్తి అవుతుంది పత్తి ఉత్పత్తి అయిన తర్వాత ఎక్కడికి వెళుతుంది అనంతరం మిల్లులోని పలు రికార్డులను దర్మ కౌంటర్ రైతు తీసుకువచ్చిన పత్తినీ క్వింటాలకు ఎలా మద్దతు ధర చెల్లిస్తున్నారు గవర్నమెంట్ ధర ప్రకారం చెల్లిస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు అనంతరం ఎండపెల్లి మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేనీ తనిఖీ చేస్తారు కుటుంబ సభ్యులందరి వివరాలు తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ రఘు వరుణ్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) మంగళవారం వెల్గటూరు మండలం శాఖపూరు గ్రామంలో ఎండపెల్లి మండలం కేంద్రం లోని ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ సన్నపు దొడ్డు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు పలు రికార్డు లను పరిశీలించారు ధాన్యం కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తూము చేస్తున్న ధాన్యము బస్తాలను స్వయంగా పరిశీలించారు తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ







మధుసుదన్ ఎమ్మార్వో డిఆర్డిఓ రఘువరుణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన...

–అదనపు కలెక్టర్ బిఎస్ లత





కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని మంగళవారం వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకులు జరగకుండా పాటించాలని అధికారులను ఆదేశించినారు ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు రాయికల్ మండలంలోని అల్లిపూర్ రాయికల్ ఉప్పుమడుగు అయోధ్య మల్లాపూర్ మండలంలోని సాతారం చిత్తాపూర్ మల్యాల మండలం ముత్యంపేట్ మల్యాల ఐకెపి పాక్స్ సెంటర్ లు తనిఖీ చేశారు ఇట్టి తనిఖీలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో పాటు తహసిల్దార్ సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పిల్లల సంరక్షణ విద్య పట్ల వాల్మీకి ఆవాసం కృషి అభినందనీయం...

–జిల్లాస్థాయి తనిఖీ కమిటీ చైర్మన్ అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) పిల్లల సంరక్షణ విద్య పట్ల వాల్మీకి ఆవాసం చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా స్థాయి తనిఖీ కమిటీ చైర్మెన్ అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి అన్నారు మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో జిల్లా సంక్షేమ.శాఖ జిల్లా బాలల రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన జిల్లా స్థాయి తనిఖీ కమిటీ జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 ప్రకారం వసతి గృహాల పని తీరుపై స్థితిగతులపై తనిఖీ చేశారు జిల్లా స్థాయి తనిఖీ కమిటీ చైర్మెన్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ జిల్లా బాలల సంరక్షణ అధికారి హరీష్ తనిఖీ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ హరి అశోక్ కుమార్ కె రాజ్ కుమార్ వైద్యాధికారి డాక్టర్ పి సతీష్ శిశువైద్యుడు డాక్టర్ పూర్ణచందర్ వాల్మీకి అవాసం అధ్యక్షులు జిడిగె పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వాల్మీకి ఆవాసంలో నిర్వాహకులు పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధ విద్యా బోధన భోజన వసతి ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి నిర్వాహకులను అభినందించారు ఈసందర్భంగా జిల్లా స్థాయి తనిఖీ కమిటీ చైర్మెన్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ పేద గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి విద్యాభ్యాసం చేస్తూ క్రమ శిక్షణతో ఎదగాలని హితవు పలికారు అనంతరం ఆవాసం ఆవరణలో మొక్కలు నాటారు బాల సదనంలో అనంతరం జిల్లా కేంద్రంలోని బాల సదనం కు వెళ్లి పరిశీలించారు పారిశుద్యం సౌకార్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు పరిస్థితి మారకుంటే అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు

# సమగ్ర సర్వేని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో



చిట్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామం, నార్కట్పల్లి మండలంలోని గోపాలాయపల్లి గ్రామం కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకుని ఏవైనా ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు,

ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలను నమోదు చేయించుకోవాలని, సర్వే వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిట్యాల రెవిన్యూ కార్యాలయంలో సమగ్ర సర్వే సూపర్వైజర్లకు సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి ఎమ్మార్వో ఎల్. వెంకటేశ్వర్ రావు, చిట్యాల ఎమ్మార్వో జి కృష్ణ నాయక్, ఎంపీడీవో లు ఎస్పీ జయలక్ష్మి, కే.ఉమేష్, ఆర్ ఐ లు జానీ షరీఫ్, తరుణ్,ఏపీవో శ్రీలత,ఎంపీఎస్ఓ మల్లికార్జున్, సెక్రటరీలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప శబరిమల యాత్ర బస్ బుకింగ్...



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ కార్యాలయంలో కోరుట్ల పట్టణ ఆడెపు శంకర్ అయ్యప్ప గురుస్వామి తన బృందంతో సమావేశం ఏర్పాటు చేసి గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు టీజీఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖవంతంగా ఉందని ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని అందుకే ఈ సంవత్సరం కూడా టీజేఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టిసి బస్సులను పెళ్లిళ్లకు విహారయాత్రలకు అద్దెకు తీసుకోవాలని అలాగే శబరిమల యాత్రలకు కూడా బుక్ చేసుకోవాలని మీకు సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తామని మరిన్ని వివరాలకై డిపో మేనేజర్- 9959225928, - 7382850611, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ - 9154298572, మెకానిక్ పీ ఎల్ నారాయణ - 9440485576 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఆడెపు శంకర్ గురుస్వామి శ్రీనివాస్ స్వామి ఆనంద్ స్వామి నటరాజు స్వాములు అలాగే ఆఫీస్ సూపరెండెంట్ గంగారం అకౌంట్స్ డిప్యూటీ సూపరెండెంట్ బాబు ట్రాఫిక్ సూపరెండెంట్ వర్జి లాల్ కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ ఈడబ్ల్యూబి మెంబర్ జలంధర్ లు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...

-మెట్ పల్లి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి)



మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి నర్సింగరావు నివాసంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన 2 లక్షల 75 వేల రూపాయల విలువ గల చెక్కులను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం జెట్టి లింగం మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి కొంతమేర లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా లబ్ధిపొందుతారని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ శంకర్ బాల్క శంకర్రావు ప్రతాపరెడ్డి నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జ్ఞానోదయ డిగ్రీ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు...




మెట్ పల్లి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ హెప్సీబా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అలాగే ఇటీవల ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారని వారిని సందర్భంగా అభినందిస్తూ సన్మానం చేశారు ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ డైరెక్టర్ బండారి కమలాకర్ రావు అధ్యాపకులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి / నవంబర్ : వుదయం ప్రతినిధి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండలం పరిధిలోని ఏ ఎం సి ( ఎఫ్ పి ఓ ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కొల్లూరు గ్రామంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మకం జరిపి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యం యొక్క తేమ శాతం పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తేమ శాతం చూడాలన్నారు, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తేవాలని ఆయన అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులోకి తరలించేలా చూసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని రికార్డులలో రైతుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలేరు తహసిల్దార్ అంజిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడి అమానుషం...

-టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడి అమానుషమని తెలంగాణ పెన్షనర్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు మంగళవారం జిల్లా సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు అధికారులపై దాడికి ఉసిగొల్పిన దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపి కి తమ అసోసియేషన్ తరపున ఫిర్యాదు చేశామన్నారు భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ పూసాల ఆశోక్ రావు సత్యనారాయణ పబ్బా శివానందం రాజేశ్వర్ కరుణ తదితరులు పాల్గొన్నారు

# రైతులు పొలాల వద్ద స్టార్టర్లు ఫీజు స్టార్ట్ డబ్బాలు నాణ్యత ఉండేలా చూసుకోవాలి...

-మన్నెగూడెం ఏఈ బి అశోక్ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) రైతులు పొలాల వద్ద స్టార్టర్లు ఫీజు స్టార్ట్ డబ్బాలు నాణ్యత ఉండేలా చూసుకోవాలని మన్నెగూడెం ఏఈ బి అశోక్ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ అన్నారు మంగళ వారం బీమారం మండలంలోని దేశాయిపేట్ గోవిందారం గ్రామాల్లో పొలంబాట నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా చూసుకోవాలని లో ఓల్టేజి సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్ లను అమర్చుకోవడం తప్పనిసరి అని సూచించారు విద్యుత్ పరంగా ఏమన్నా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు రైతులతోపాటు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలన్నారు ఎక్కడైనా ప్రమాదం సంభవించే చోటు ఉంటే అధికారులకు వెంటనే తెలిపాలని ఏఈ బి అశోక్ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ పేర్కొన్నారు మన్నెగూడెం సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# సంజయ్ పాదయాత్రలో భారీగా పాల్గొన్న రైతులు....

-రైతు సమస్యల కోసం పాదయాత్ర...
-మంగళ హారతులతో సంజయ్ కి స్వాగతం పలికిన మహిళలు...
-పాదయాత్ర ను ప్రారంభించిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రుణమాఫీ రైతు సమస్యల పరిష్కారానికి రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కేంద్రం నుండి జగిత్యాల జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టారు పాదయాత్రలో భాగంగా ముందుగా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజనమ్మ ల ఆశీర్వాదం తీసుకొని అనంతరం అక్కడనుండి బయలుదేరి కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రైతులతో కలిసి పాదయాత్ర చేపట్టగా ఇట్టి పాదయాత్రను బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు జెండా ఊపి ప్రారంభించగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తూల ఉమా మాజీ మార్క్ ఫేడ్ లోక బాపురెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తోట నారాయణ మాజీ జడ్పీటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్ కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ రైతులతో కలిసి పాదయాత్ర పాదయాత్రను కొనసాగించారు ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ రైతుబంధు బోనస్తులు రాక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని రైతులకు అండగా నిలవడానికి తాము పాదయాత్రను చేపడుతున్నామన్నారు రుణమాఫీ రైతుబంధు అందక రైతులు కడుపునిండా తింటలేరని వారి కోసమే తాను తిన్నది అరగదీసుకుంటామని ఎల్లవేళలా రైతుల కొండగా ఉంటామన్నారు 10 సంవత్సరాల తర్వాత రైతు ఆత్మహత్యలు గురించి వినబడుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇబ్బంది కలగకుండా పథకాలు అందించామన్నారు ఈ సందర్భంగా ఐలాపూర్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే సంజయ్కి నాగలని అందజేశారు రైతు సమస్యల కోసం పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి పూల మొక్కతో స్వాగతం పలికారు రైతులతో కలిసి సుమారు 25 కిలోమీటర్ల పొడవున ఈ పాదయాత్ర చేస్తుండగా జగిత్యాల కలెక్టరేట్ వరకు సాగుతున్నా ఇట్టి పాదయాత్రలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ చలిగల్ లొ ఎమ్మెల్యే సంజయ్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు కొత్త బస్టాండ్ సమీపంలో రైతు సమస్యలను నిర్దేశించి ప్రసంగించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మెట్పల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి నాయకులు సునీల్ రాజనర్సయ్య తుక్కయ్య గోపాల్ ప్రభు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సర్వే ఆధారంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రణాళికలు...

-గల్ఫ్ కార్మికులందరికీ ఒకే కులం... ఒకే వర్గం...!
-సంఖ్యా బలం నిరూపణకు సర్వే ఒక అవకాశం...
-గల్ఫ్ కుటుంబాలు నిర్భయంగా వివరాలు వెల్లడించాలి...
-టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు




కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల వివరాల సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొనాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు తో కలిసి మంగళవారం గాంధీభవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వెళ్లారని చెబితే రేషన్ కార్డు తీసేస్తారని రైతు బంధు కట్ చేస్తారని ఇతర సంక్షేమ పథకాలు వర్తించవని భారత రాష్ట్ర సమితి పార్టీ భారతీయ జనతా పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేశారు గల్ఫ్ కార్మికులందరిది ఒకే కులం ఒకే వర్గం అని అన్నారు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం గల్ఫ్ మృతులకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఈ సర్వేలో సేకరించిన సమాచారం ఎంతో కీలకమవుతుందని వినోద్ కుమార్ తెలిపారు సర్వే ద్వారా గల్ఫ్ కార్మికుల సంఖ్యాబలం తేలితే వారి సంక్షేమానికి సురక్షిత వలసలకు సరైన ప్రణాళికలు చేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని గల్ఫ్ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టు 19 నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన గల్ఫ్ కార్మికుల సమాచారాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బయట పెట్టలేదని సమాచార హక్కు చట్టం కింద అడిగిన ఇవ్వలేదని శ్రీనివాసరావు విమర్శించారు సరిహద్దులోని సైనికుల లాగా గల్ఫ్ కార్మికులు దేశానికి ఆర్థిక జవాన్లు వీరు పంపే విదేశీ మారకద్రవ్యంతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతున్నది గల్ఫ్ కార్మికులం అని చెప్పుకోవడానికి గర్వపడాలని గల్ఫ్ చేసి నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు విదేశాల్లో నివసిస్తున్న వారి వయస్సు విద్యార్హత వృత్తి ఉద్యోగం లాంటి వివరాలతో పాటు గ్రామం మండలం జిల్లాల వారీగా డేటా లభ్యమవుతుంది గ్రామాలలో స్థిరపడటానికి పునరావాసం పునరేకికరణ పథకాల రూపకల్పనకు ఈ సమాచారం ఎంతో కీలకమని శ్రీనివాసరావు తెలిపారు